**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11.01.2019.**

# విజయవాడ ఈస్ట్ రోటరీ క్లబ్ మరియు పోలీసుశాఖ సౌజన్యంతో రోడ్డు భద్రతపైన అవగాహన కార్యక్రమం

ది. 11.01.2019న విజయవాడ ఈస్ట్ రోటరీ క్లబ్ వారు, రోటరీ క్లబ్ ఆఫ్ చెన్నై వారు మరియు విజయవాడ పోలీసుశాఖ సౌజన్యంతో చివరి రోజు బెంజ్ సర్కిల్ మరియు పోలీస్ కంట్రోల్ రూము వద్ద రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకత మరియు వాటి అమలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు నగర పోలీస్‌శాఖ పలు చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

ఈ అవగాహనా కార్యక్రమంలో విజయవాడ ట్రాఫిక్ డిసిపి శ్రీ వై.రవిశంకర్ రెడ్డి గారు, విజయవాడ ఈస్ట రోటరీ క్లబ్ వారు, రోటరీ క్లబ్ ఆఫ్ చెన్నై మరియు వినూత్నంగా హిజ్రాలతో రోడ్లపై ప్రజలకు అవగాహనా లోపం, అధిక వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడుపడం, హెల్మెట్ ధరించక పోవడం, సీట్ బెల్ట్‌ను ధరించక పోవడం, మద్యం సేవించి వాహనాలు నడుపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, ఓవర్‌టేకింగ్, ముందస్తు భద్రత చర్యలు చేపట్టకపోవడం వలన కలిగే రహదారి ప్రమాదాలు, రోడ్డుపై ప్రయాణించే సమయంలో పాటించాల్సిన ట్రాఫిక్ నియమాలు, ముందస్థు భద్రతా చర్యల గురించి ప్రజలకు వివరిస్తూ బెంజ్ సర్కిల్ మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద హెల్మెట్ వాడకంపై షో నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుంది.

రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమం జనవరి 2న ప్రారంభమై తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చివరిగా ఒంగోలు వద్ద ముగియనున్నాయి. రోడ్డు భద్రతా అవగాహనా విజయవాడ ఈస్ట్ రోటరీ క్లబ్బు వారు, రోటరీ క్లబ్ ఆఫ్ చెన్నై వారు మరియు విజయవాడ పోలీస్‌శాఖ సౌజన్యంతో నిర్వహించడం జరిగింది..

ఈ కార్యక్రమానికి విజయవాడ ట్రాఫిక్ డిసిపి శ్రీ వై.రవిశంకర్ రెడ్డి గారు మరియు ఆర్.టి.ఎస్ శ్రీమతి జయలత మార్టిన్, శ్రీమతి వి.రుక్మిణి అలియాస్ అనూ, శ్రీమతి జి.విజయ్, చెన్నైకి చెందిన ఆర్.టి.ఎస్ అధ్యక్షుడు శ్రీ భూపాల్ చౌదరి, ఆర్.టి.ఎస్ కార్యదర్శి శ్రీ మోహన్ రాంప్రసాద్, ఆర్.టి.ఎన్ శ్రీ పి.పి.అశోక్ కుమర్ సేథి, విజయవాడ కో ఆర్డినేటర్‌లు, విజయవాడ ఈస్ట్ రోటరీ క్లబ్ మరియు రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వారు, వినూత్నంగా హిజ్రాలు మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --